


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 13 మే 2025 పేజీలు 9


## హెరిటేజ్ వాక్‌కు
# సర్వం సిద్ధం

చార్మినార్-లాడ్ బజార్-చౌమొహల్లా ప్యాలెస్‌లు...



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మంగళవారం పాత బస్తీలోని చార్మినార్, లాడ్‌బజార్,చౌమొహల్లా ప్యాలెస్‌లవద్ద నిర్వహించే హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు పోలీసు అధికారులు తెలిపారు. మిగతా 2లో

# సొనాటా సాఫ్ట్‌వేర్ కార్యాలయం ప్రారంభం

- హైదరాబాద్ సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా మారనుంది
- రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి






మాదాపూర్,మేజర్ న్యూస్ : సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) హబ్‌గా రూపుదిద్దుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నగరంలోని నానక్‌రామ్‌గూడలో ప్రముఖ టెక్నాలజీ సంస్థ సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు సైతం కీలక కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల విధానాల ఫలితంగా కొత్తగా రూ.3 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయని, తద్వారా లక్షకు పైగా నూతన ఉద్యోగావకాశాలు కూడా సృష్టించబడ్డాయని వివరించారు.రాష్ట్రంలో మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మిగతా 2లో

# అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) సికింద్రాబాద్ జోన్ లో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తార్నాక, చిలకలగూడ, పాటి గడ్డ, రసూల్‌పుర, ప్రకాశ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలించారు. తార్నాక జంక్షన్ ఐల్యాండ్ నిర్మాణ పనులతో పాటు గ్రీనరీ ఇంప్రూవ్మెంట్ పనులను, చిలకలగూడ హెచ్ సి టి - ఆర్ యు బి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. సి %డ% డి వేస్ట్ తరలించని వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. ఏవో సి - హెచ్ సి టి ప్రతిపాదిత రోడ్డును తనిఖీ చేశారు. రసూల్‌పురా హెచ్ సి టి ఫ్లైఓవర్ ప్రతిపాదిత స్థలాన్ని, అలైన్‌మెంట్ పనులను, పాటిగడ్డ ఆర్‌ఓబి (రైల్వే ఓవర్ బ్రిడ్జి) %-% హెచ్ సి టి ఫ్లైఓవర్ రోడ్డు విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను కమిషనర్ పరిశీలించారు.

ప్రకాశ్‌నగర్ ఐఓసీ బంక్, హెచ్ పి ఎస్ సమీపంలోని వాటర్ లాగింగ్ పాయింట్లను పరిశీలించి, తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

ఆస్తిపన్ను కు సంబంధించి ఫీల్డ్ డేటా, జిఐఎస్ డేటా, స్కెచ్ ఆధారంగా పూర్తి స్థాయి నివేదికను ఒక వారం లోగా అందించాలని జోనల్, డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. కమీషనర్ వెంట జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదు

సమస్యలపై డిప్యూటీ మేయర్, అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఫిర్యాదు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జిహెచ్‌ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా వాణి' కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హజరై, మల్కాజిగిరి సర్కిల్ కు సంబంధించిన వివిధ సమస్యలను గ్రేటర్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేశారు. మిగతా 2లో

# సొనాటా సాఫ్ట్‌వేర్ కార్యాలయం ప్రారంభం




**మొదటిపేజీ తరువాయి...** అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగాల కల్పన, ప్రజా సంక్షేమం అనే నాలుగు కీలక అంశాలను సమతుల్యంగా ముందుకు తీసుకువెళుతున్నామని స్పష్టం చేశారు.తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర లక్ష్య సాధనకు పారిశ్రామికవేత్తలు, నిపుణులు, ప్రజలు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.'మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయి. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.. పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటివరకు.. రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించాం' అని రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సంస్థ అనుబంధ సంస్థ క్వాంట్ సిస్టమ్స్ సీఈఓ శ్రీనివాస్ వీరవెల్లి మాట్లాడుతూ, "ఈ కేంద్రం ఏఐ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ ఆధారిత పరిష్కారాల మద్దతుతో గ్లోబల్ క్లయింట్లకు విశ్వసనీయ సేవలు అందిస్తుంది" అన్నారు.

# కొంపల్లి హత్యకేసును ఛేదించిన ఎస్ఓటీ పోలీసులు

కొంపల్లి, మేజర్ న్యూస్ః కొంపల్లిలోని సెంట్రల్ పార్క్ మార్కెట్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన హత్య కేసును మేడ్చల్ జోన్ ఎస్ఓటీ, పేట్‌బషీరాబాద్ పోలీసులు 24 గంటల్లో సంయుక్తంగా ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం సాయంత్రం మేడ్చల్ జోన్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించి నేరస్తులను హాజరుపర్చారు. డీసీపీ మాట్లాడుతూ సయ్యద్ సిద్దికి(38) అనే వ్యక్తి సుమారు పదేళ్లుగా కొంపల్లితో పాటు పలు ప్రాంతాల్లో కూరగాయల మార్కెట్‌లలో వ్యాపారాలకు ఛార్జింగ్ లైట్స్ అమర్చే వాడని, ఈ హత్య కేసులో ఏ1గా ఉన్న నేరస్తుడు షేక్ అహ్మద్ కూడా ఇదే వ్యాపారం చేస్తుండేవాడని, ఈ క్రమంలో వీరిద్దరి మధ్య వ్యాపారాల విషయంలో తరుచూ సిద్దికి అడ్డువస్తున్నాడని, గతంలో వీరిద్దరి మధ్య జరిగిన ఘర్షణలో మేడ్చల్ పీఎస్‌లో ఓ కేసు కూడా నమోదైందని, ఎలాగైనా సిద్దికిని హత్య చేయాలని అహ్మద్ కుట్ర పన్నినట్లు డీసీపీ వివరించారు. షేక్ అహ్మద్ అతని అనుచరులు ఏ2 షేక్ రహ్మత్, ఏ3 కొడిమ్యాల శశికుమార్, ఏ4 వి.రాజ్‌కమల్, ఏ5 వరికుప్పల జంపన్నల సహాయంతో ఆదివారం సాయంత్రం కొంపల్లి సెంట్రల్‌పార్క్ లోని మార్కెట్ లో ప్రజలు చూస్తుండగానే సిద్దికిని అతి కిరాతకంగా కత్తితో పొడిచి హత్య చేసి నిందితులు పారిపోయారని, స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం




అందించడంతో సిద్దికిని గాంధీ హాస్పిటల్‌కు తరలించడం జరిగిందని, అప్పటికే సిద్దికి మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారని తెలిపారు. మేడ్చల్ ఎస్ఓటీ, పేట్‌బషీరాబాద్ పోలీసులు సంయుక్తంగా కేసును 24గంటల్లో ఛేదించారని, సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్టు చేసినట్లు డీసీపీ ఎన్. కోటిరెడ్డి తెలిపారు. ఇలాంటి ఘటనలు జరుగుతుంటే ప్రజలు భయపడకుండా అప్రమత్తంగా ఉండి, అందరూ కలిసి నేరాలు జరగకుండా అడ్డుకోవాలని, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్‌తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలు, ప్రయాణ దూరం తగ్గించేందుకు......

# నియోజకవర్గంలో మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జీహెచ్‌ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై చర్చించారు. 'ప్రజాహితం, ట్రాఫిక్ రహిత సమాజం'కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలనీ కోరారు.

స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింక్ రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీసీపీ శ్రీనివాస్ దృష్టికి ఎమ్మెల్యే గాంధీ తెచ్చారు.

1. జె ఎన్ టి యు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ ,ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు
2. శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్ వరకు రోడ్డు నిర్మాణం పనుల ఆలస్యంపై, మురళీధర్ సొసైటీ రోడ్డు, కొత్త రోడ్ల ప్రతిపాదనలు,అపర్ణ నుంచి గంగారాం వరకు రోడ్డు ఏర్పాటు
3. హెచ్‌ఎం టి స్వర్ణపురి నుండి పీజేఆర్ ఎన్క్లేవ్ వరకు లింక్ రోడ్డు
4. అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు
5. మియాపూర్ ప్రధాన రహదారి నుండి కల్వరి టెంపుల్ మీదుగా విజ్ఞాన్ స్కూల్ వరకు కలిపే ఫ్లై ఓవర్ లింక్ రోడ్డు పనులు.
6. ముంబాయి జాతీయ రహదారి మై హోమ్ జ్యువెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్, లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన సీసీపీ శ్రీనివాస్ వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి ఉన్నారు.

# ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి : మాజీ మేయర్ నీలగోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మాజీ మేయర్ నీలగోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం నిజాంపేట్ 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవం నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవాలలో భాగంగా మాజీ మేయర్, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మెన్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆంజనేయ స్వామి వారికి లక్ష తమలపాకుల పూజ, పూర్ణాహుతి, హారతి మంత్ర పుష్పం పూజలలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో





భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సభ్యులు,స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, డివిజన్ ఆయా కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ వాక్‌కు సర్వం సిద్ధం







**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా సోమవారం సి.ఎం.సెక్యూరిటీ ఆఫీసర్ వాసుదేవ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పాత నగరంలో పర్యటించి,రూట్ మ్యాప్,పోలీసు బందోబస్తు గురించి నగర పోలీసు ఉన్నతాధికారులనుంచి పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. హెరిటెజ్ వాక్ కార్యక్రమంలో చార్మినార్,లాడ్‌బజార్,చౌమొహల్లా ప్యాలెస్‌లు విద్యుత్ దీపాలతో ధగధగ మెరుస్తున్నాయి. అంతేగాక, ఈ పరిసరాలను సంబంధిత అధికారులు ఎంతో అందంగా ముస్తాబు చేశారు. హెరిటెజ్ వాక్ కార్యక్రమంలో పాల్గొనే ముఖ్య అతితులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి ఏర్పాట్లు చేపడుతున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. భారీ ఏత్తున పోలీసు బందోబస్తునుకూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదు




**మొదటిపేజీ తరువాయి...** అదే విధంగా వివిధ అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వారికి అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యేకు క్యాంప్ ఆఫీస్ లేదని, ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించాలని, మోడ్రన్ గ్రేవి యార్డ్ వైకుంఠ దామాలను అభివృద్ధి పరచాలని, మల్కాజిగిరి లోని జంక్షన్ లను అభివృద్ధి చేయాలని కోరారు. నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని స్వర్ణాంధ్రకాలనీ , గోల్ఫ్ ఫైల్డలో డ్రైనేజీ అవుట్ లెట్ సమస్య, బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. బండ చెరువు నుండి ఆర్టీసీకాలనీ వరకు బాక్స్ డ్రైన్ కొరకు లెవెల్స్ ను అధికారులతో పరిశీలించాలని, సప్త గిరికాలనీ బస్తీ నుండి డిఫెన్స్ కాలనీ నుండి వచ్చే మురుగు నీరు వ్యవస్థను బాగుపరచాలని, క్యాచ్ ఫిట్స్ పై క్యాపులు నిర్మించాలన్నారు. నూతన డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయాలని, సిసి రోడ్లు నిర్మించాలని, మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ నుండి ఏఎస్ రావు నగర్ వరకు ప్రధాన రహ దారి రోడ్డు వేయాలని, హనుమాన్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధి, మోడ్రన్ ఆఫీసర్స్ కాలనీలో జిమ్ ఏర్పాటు చేయాలన్నారు. మల్కాజి గిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని, దీనిలో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రికల్ బర్నింగ్ ప్లాట్ ఫామ్ ను వాడుకలోకి తీసుకు రావా లన్నారు. గౌతంనగర్ డివిజన్ లో వివిధ కాలనీలలో రోడ్లు నిర్మించాలని కోరారు. చిన్మయ మార్గంలో బాక్స్ డ్రైనేజీ, రాజా శ్రీనివాస్ నగర్ లో మల్టీపర్పస్ నిర్మించాలని, నియోజకవర్గం లోని నాలాలు, చెరువులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు. తన వినతికి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన ల్ కమిషనర్ రవి కిరణ్, సిటీ ప్లానర్ శ్రీనివాస్, డిఈ పద్మలత, ఆర్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్, ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసన్న, సీనియర్ ఎంటమాలజీ దుర్గాప్రసాద్, వెటర్నరీ సద్గుణ, ఇరిగేషన్ ఏఈ సుధీర్, గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, జికే హనుమంతరావు, మేకల రాముయాదవ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల నుదుటన చెదిరిన సింధూరమే "ఆపరేషన్ సింధూర్"



- ఉగ్రదాడికి భారత సైన్యం ధీటైన జవాబు
- మధురానగర్‌లో త్రివిధ దళాలకు సంఘీభావ ర్యాలీ
- అమర జవానులకు ఘన నివాళి
- సాయుధ దళాల సాహసానికి జేజేలు పలికిన కాలనీ వాసులు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: "ఆపరేషన్ సింధూర్" ఉగ్రమూకలకు ధీటైన జవాబుగా పలువురు వక్తలు పేర్కొన్నారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో ఆదివారం సాయంత్రం "ఆడపడుచుల సింధూరం-ఆపరేషన్ సింధూర్" పేరుతో భారత సైనిక దళాలకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. కాలనీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో కాలనీ వాసులేగాక, పరిసర కాలనీల వారు కూడా పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను, దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా వారంతా భారత త్రివర్ణ పతాకను చేతబూని, "భారత్ మాతాకీ జై" వందే మాతరం, అఖండ భారత్ హమారా హై, పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముందుగా మధురానగర్ డీ-బ్లాకు పార్కునుంచి మొదలైన ర్యాలీ మోర్ సూపర్ మార్కెట్ చౌరస్తా వరకు వెళ్లి అక్కడి నుండి తిరిగి డీ-బ్లాకు పార్కు వద్దకు చేరింది. ఈ సందర్భంగా ఉగ్ర మూకల దాడిలో అసువులు బాసిన అమర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ భారత దేశం వాస్తవానికి శాంతి కాముక దేశమని, కానీ, ఎవరైనా దుష్టబుద్ధితో మాపై దాడి చేస్తే తగిన బుద్ధి చెప్పి తీరుతామని పేర్కొన్నారు. కాలనీ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు మాట్లాడుతూ భారత సైన్యం ఉగ్ర వాదుల శిబిరాలపై దాడులు చేయడం వెనుక ఉద్దేశ్యం ఉగ్రవాదాన్ని రూపుమాపడమేనన్నారు. ఇప్పటికి 9 ఉగ్ర స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందన్నారు. ఈ తరుణంలో అగ్ర రాజ్యాల జోక్యంతో కాల్పుల విరమణ చేసినప్పటికీ పాకిస్థాన్ తన వక్రబుద్ధిని ప్రదర్శించి తిరిగి కాల్పులకు తెగబడడం దుర్మార్గమన్నారు. ఈ దాడిలో కాశ్మీర్ బీఎస్ఎఫ్ ఎస్ఐ అసువులు బాసారని, ఆయనతోపాటు మరో ఇద్దరు జవాన్లు కూడా అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ రక్షణ మంత్రి మనోజ్ పారేకర్‌ను ఈ సందర్భంగా పలువురు వక్తలు గుర్తు చేసుకున్నారు. ఆరోజు నరేంద్ర మోడీ ప్రతిపాదనను సమర్థించిన పారేకర్ ఆసుపత్రిలో ఉండి కూడా అత్యాధునిక యుద్ధ విమానాల కొనుగోలు కోసం బైటికి వచ్చి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆ ఆయుధాలు నేడు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మనోజ్ పారేకర్‌కు వారంతా ఘనంగా జోహార్లు పలికారు. పలువురు మహిళా నేతలు మాట్లాడుతూ పహల్‌గామ్‌లో ఆడపడుచుల నుదుటిన చెదిరిన సింధూరమే ఆపరేషన్ సింధూర్‌గా రూపుదాల్చి ముష్కరులకు తగిన బుద్ధి చెప్పిందన్నారు. ఎక్కడైతే ఆడపడుచులు గౌరవింపబడతారో ఆ దేశం తప్పకుండా విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో మధురానగర్ సంక్షేమ సమితి ఉపాధ్యక్షులు మనోహర్ రావు, సంయుక్త కార్యదర్శి సి.హనుమంతరావు, కోశాధికారి సుగుణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్, కాలనీ నేతలు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, వెంగళరావునగర్ కాలనీ అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు, ప్రముఖ రచయిత వెనిగళ్ల రాంబాబు, మహిళా నేత విజయవాణి, విద్యావేత్త కొల్లి లక్ష్మణ్‌రావు, సామాజిక వేత్త దండు సత్యనారాయణ, రాజశేఖర్, ఇంకా పలువురు నేతలు, కాలనీకి చెందిన మహిళలు, యువత, పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీకి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# అమర జవాన్లకు నివాళి









హయత్ నగర్, మేజర్ న్యూస్: భారత్ - పాక్ దేశాల మధ్య జరిగిన యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో నివాళులర్పించారు. సోమవారం రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు అమర జవాన్లు మురళీ నాయక్, సచిన్ యాదవ్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అంతకు ముందు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, డిసిపి ప్రవీణ్ కుమార్, ఏసిపి కాశిరెడ్డి, సీఐ నాగరాజు గౌడ్, ట్రాఫిక్ సిఐ శివరాం హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, కళ్లెం రవీందర్ రెడ్డి, టిడిపి యూత్ నాయకులు సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా మాజీ అధ్యక్షురాలు సుజాత రెడ్డి, బిజెపి నాయకులు బండారి భాస్కర, డివిజన్ అధ్యక్షుడు రవీందర్, ముదిరాజ్ కాలనీ మధు, ఆయా కాలనీ ప్రెసిడెంట్లురెడ్డి, ఎస్ఐలు నరసింహ, అరవింద్ కుమార్, లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సామూహిక శ్రీ సత్యనారాయణ వ్రతం వెంగళరావునగర్ శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం జరిగిన సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు. వెంగళరావునగర్, మేజర్‌న్యూస్

# కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మికుల ముందున్న తక్షణ కర్తవ్యం : ఎం.చంద్రశేఖర్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నాలుగు లేబర్ కోడ్స్ ను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మికుల ముందున్న తక్షణ కర్తవ్యంగా భావించాలని ఎం.చంద్రశేఖర్ సూచించారు.సోమవారం బాచుపల్లి ఏరియాలోని సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్టియుసి యూనియన్ల సమావేశం ప్రగతి నగర్ లోని సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ యేసు రత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, ఐఎన్టియుసి జిల్లా కార్యదర్శి విజయ్ చంద్ర, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఉపాధ్యక్షులు పి పెంటయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియాలలో మే 20న కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని కోరారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాలు తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు కేంద్ర ప్రభుత్వం హాని తలపెట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వారి దోపిడీని తీవ్రతరం చేసే దానికోసం పనిచేస్తుందన్నారు. కాంట్రాక్టు కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, ఈ సమ్మె పోరాటంలో కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేదానికి కృషి చేయాలన్నారు. తదనంతరం 20 25 మే 20 జరిగే సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముఖ లింగం, ఏఐటీయూసీ నాయకులు తిరుమల రావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో రూ.95 లక్షల విలువైన 310 మొబైల్ ఫోన్లు స్వాధీనం...

## బాధితులకు అందజేసిన సైబరాబాద్ పోలీసులు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన సెల్‌ఫోన్లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిసిపి క్రైమ్స్ ఎల్.సి.నాయక్ పర్యవేక్షణలో ఐటి సెల్, సామాజిక బృందం సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఇఐఆర్) పోర్టల్‌ను ఉపయోగించి 30 రోజుల్లో రూ.95 లక్షల విలువైన 310 మొబైల్ ఫోన్ లను విజయవంతంగా రికవరీ చేసింది. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీ క్రైమ్స్ ఎల్.సి.నాయక్ సోమవారం యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. నిత్యజీవితంలో మొబైల్ ఫోన్లు కీలకమని, ఎన్నో ముఖ్యమైన సమాచారం, జ్ఞాపకాలను కలిగి ఉంటారన్నారు. పోలీసులు రికవరీలో పట్టుదలతో ఉండాలని సూచించారు. దొంగిలించబడిన మొబైల్‌లు దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి, పోగొట్టుకున్న మొబైల్‌ల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా %జజు×=% పోర్టల్ కి నివేదించాలని డీసీపీ సూచించారు. ఈ మేరకు సీసీఎస్ మాదాపూర్‌లో 80 ఫోన్లు, సీసీఎస్ బాలానగర్‌లో 65, సీసీఎస్ మేడ్చల్‌లో 55, సీసీఎస్ రాజేంద్రనగర్‌లో 55, సీసీఎస్ శంషాబాద్‌లో 55 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.. రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌లు అందుకున్నవారు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు ఎన్‌సీఆర్పీ పోర్టల్‌లో కాని, 1930 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. ఈ మేరకు పోగొట్టుకున్న ఫోన్ల రికవరీలో కీలకంగా వ్యవహరించిన సీసీఎస్ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, మాదాపూర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, శంషాబాద్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పవన్, బాలానగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు, మేడ్చల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు, సోషల్ మీడియా ఎస్ఐ శశిధర్‌తో పాటు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు, ఐటీ సెల్ బృందం, సీసీఎస్ బృందం కృషిని డీసీపీ క్రైమ్స్ ఎల్.సి.నాయక్ ప్రశంసించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను బాధ్యతతో పరిష్కరించాలి

## - జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ - ప్రజావాణికి 62 ఆర్జీలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యత తో త్వరితగతిన పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు.
సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల.నుండి కమిషనర్ వినతులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాలకు పంపి తక్షణ చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును ఆయా విభాగాల అధికారులు బాధ్యతగా పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.
జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 62 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 40, ట్యాక్స్ సెక్షన్ 6, అడ్మినిస్ట్రేషన్ 3, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎఫ్.ఏ విభాగాలకు 2 చొప్పున, ల్యాండ్ అక్విజిషన్, హెల్త్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 5 ఫిర్యాదులు వచ్చాయి.
జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 111 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 37, శేరిలింగంపల్లి జోన్ లో 18, ఎల్బీనగర్ జోన్ లో 7, సికింద్రాబాద్ జోన్ లో 34, చార్మినార్ జోన్ లో 14, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క అర్జీ అందింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు వేణుగోపాల్, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, వేణుగోపాల్ రెడ్డి, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, నళిని పద్మావతి, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, అడిషనల్ సిసిపి గంగాధర్ వీరన్న ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి..

## జిహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్‌తో సమావేశమైన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్.వి కర్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై కమిషనర్ తో చర్చించి నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ..ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న రోడ్ల పునరుద్ధరణ కై నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్ ను కోరామన్నారు.అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని కోరారు.పెండింగ్ అభివృద్ధి పనులను ప్రారంభించి సకాలంలో




పూర్తయ్యేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే నియోజకవర్గాని కి మంజూరైన పనులను కూడా త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. ఆయన వెంట మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి ఉన్నారు.

# ఎల్బీనగర్ నాసా ఆసుపత్రిలో మొట్ట మొదటి సారిగా మజిల్ స్ట్రోక్ ( లింక్ ఇస్కేమియా ) కు చికిత్స

## ఒకే వ్యక్తికి 9 శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేసి యువకుడి ప్రాణాలు నిలబెట్టిన నాసా డాక్టర్ల బృందం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవైద్య రంగంలో ఎప్పటికపుడు వస్తున్న ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ఎల్బీనగర్‌లోని నాసా ఆసుపత్రి వైద్యుల బృందం యువకుడికి అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగానిర్వహించారు. హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ ల గురించి మనకు తెలుసుక కానీ మజిల్ స్ట్రోక్ (లింక్ ఇస్కేమియా ) వచ్చిన వెంటనే సరైన సమయంలో నిపుణుల పర్యవేక్షణలో సరైన చికిత్స ఇస్తే పూర్తిగా కోలుకోవచ్చని నాసా ఆసుపత్రి వైద్యులు చేసి చూపించారు. సోమవారం ఎల్బీనగర్‌లోని నాసా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ అరుదైన శస్త్ర చికిత్స వివరాలను వెల్లడించారు. నాసా ఆసుపత్రి న్యూరాలజీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ వేణిగళ్ల, క్రిటికల్ కేర్ అనస్తిసియా విభాగాదిపతి డాక్టర్ డాక్టర్ రాకేష్‌లు మాట్లాడుతూ హయత్‌నగర్‌కు చెందిన తిరుపతి 30 సంవత్సరాల వ్యక్తి ఫిజియోథెరపిస్టుగా పని చేస్తున్నాడు. ఇతనికి గత కొద్ది రోజులుగా కుడికాలు పాదం వీక్ కావడంతో పాటు నడుం నొప్పి రావడంతో డిస్క్ సమస్య అనుకొని ఎం.ఆర్.ఐ స్కాన్ చేసినచూసిన కూడా సమస్య తెలియక పోవడంతో గత నెల అత్యవసర పరిస్థితుల్లో ఎల్బీనగర్‌లోని నాసా ఆసుపత్రికి వచ్చాడు. డాక్టర్ల బృందం పరీక్షించి చూడగా గెండె నుంచి కాలులోకి రక్తాన్ని సరఫరా చేసే అయోర్ధాదమని నుంచి కుడి కాలులోకి రక్తం సరఫరా ఆగిపోయిందని గుర్తించారు. ఈ వెంటనే పిక్క మొత్తం ఫేషియటమే చికిత్సద్వారా మోకాలు నుంచి పిక్క కింది వరకు మజిల్ను (కండరాన్ని ) ఓపెన్‌చేసి ఎంబోలెక్టమీ ద్వారా రక్తనాళాల్లోని గడ్డ కట్టిన రక్తాన్ని తొలగించారు. వేస్కులర్ సర్జన్ నేతృత్వంలో సిటి యాంజియో చేసి రక్త సరఫరా పునరుద్దరించామని తెలిపారు. ఆ తరువాత దెబ్బతిన్న కండరాన్ని తొలగించి తొడ బాగం నుంచి చర్మాన్ని తీసుకొని ప్లాస్టిక్ సర్జన్ ఆద్వర్యంలో ప్లాప్ చేసి వ్యాక్యూమ్ అమర్చి స్కిన్ గ్రాఫిక్ చేశారు. 40 రోజుల తర్వాత తిరుపతి ఇపుడు ఆయన కాళ్ల మీద ఆయన నడవగలిగే స్థితిలో ఉన్నాడని డాక్టర్లు తెలిపారు. యువకుడికి గతంలో మెదడులో రక్తం గడ్డ కట్టిందని, ఆ తరువాత కూడా రక్తం గట్టిపడకుండా ఉండేందుకు రక్తం పలుచన చేసేందుకు వాడేమందులు రెగ్యులర్‌గా వాడకపోవడంతో ఈ అరుదైన మజిల్ స్ట్రోక్ సమస్య వచ్చి ఉండవచ్చని డాక్టర్లు తెలిపారు. ఈ స్ట్రోక్ వచ్చిన వెంటనే అతను సరైన సమయంలో ఆసుపత్రికి రావడంతో డాక్టర్ల బృందం సమిష్టిగా ఈ శస్త్ర చికిత్స లు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. కాలయాపన చేసి ఉంటే అతని కాలు తీసేయాల్సి ఉండేదని వారు తెలిపారు. ఇది చాలా అరుదైన సంఘటన అని ఒకే వ్యక్తికి 9 శస్త్ర చికిత్స లనువిజయవంగా నిర్వహించిన డాక్టర్ల బృందానికి నాసా ఆసుపత్రి వ్యవస్థాపకులు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రియాజ్ ఖాన్ అభినందనలు తెలిపారు. 40 రోజుల పాటు నిపుణులైన డాక్టర్ల బృందం చికిత్స అందించి ఎలాంటి ఇన్‌ఫెక్షన్ రాకుండా చూడడంతో పాటు సోమవారం ఆరోగ్యంగా డిశ్చార్జి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయిన తిరుపతి మాట్లాడుతూ నాకు పునర్జన్మ ప్రసాదించిన నాసా డాక్టర్లకు రుణపడి ఉంటానని తెలిపారు.

# శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి దేవాలయంలో చండీ హోమం - ఈఓ గుత్తా మనోహర్ రెడ్డి



హైదరాబాద్ సిటీ మేజర్ న్యూస్ : పౌర్ణమి సందర్భంగా సోమవారం సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి దేవాలయంలో ఆలయ ఈఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆద్వర్యంలో ఆలయ అర్చకులు చండీ హోమము నిర్వహించడం జరిగింది. హోమంలో సుమారు 200మంది పైగా భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజా అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదానము నిర్వహిండము జరిగినది. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ఉగ్రవాదాన్ని అణచివేయడానికి సైనికులకు శక్తి సామర్థ్యాలను అందించాలని వేడుకున్నట్లు ఈఓ మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో ఆలయకార్యనిర్వహణాధికారి ఆలయ ఫౌండర్ చైర్మన్ కామేశ్వర్, రామేశ్వర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల వైద్య సేవలకు సహకారం -పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 20 రోగులకు దాదాపు రూ.7 లక్షల విలువచేసే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఏడుగురు రోజులకు రూ.9.90 లక్షల విలువచేసే లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాలను చెక్కులను సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆదివారం అందించారు. ఈ కార్యక్రమంలో సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, రాసూరి సునీత, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారాసిగూడాకు చెందిన లక్ష్మికి రెండు లక్షలు, అబెదా బేగంకు లక్ష, చిలకలగూడాకు చెందిన గఫార్‌కు రూ.1.50 లక్షలు, అబ్దుల్ షోయెబ్ కు లక్ష, పార్సిగుట్టకు చెందిన వనమాల వాణికి రూ.1.50 లక్షలు, శాంతి నగర్‌కు చెందిన మజర్ ఫాతిమాకు రెండు లక్షల విలువచేసే, ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌కు చెందిన బెజ్జల సురేష్‌కు రూ.90వేల ఎల్.ఓ.సి. పత్రాలను ఈ సందర్భంగా అందించారు. నిమ్స్ ఆసుపత్రిలో రోగులు చికిత్స పొందేందుకు వీలుగా ఈ పత్రాలను అందించామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యచరణలో భాగంగా పలు సమస్యలతో వచ్చిన ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా భూములను వదిలే ప్రసక్తి లేదు

**- గోపన్ పల్లి గిరిజన రైతుల ఆందోళన - ఆల్ ఇండియా బంజారా సేవా సమితి నేతల ఆగ్రహం**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఐటీ పార్క్ పేరిట శేరిలింగంపల్లి మండలం, గోపన్ పల్లి తండా పరిసరాల్లోని గిరిజన రైతుల భూములను ప్రభుత్వం సేకరించవద్దని ఆల్ ఇండియా బంజారా సేవా సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ రాజు నాయక్, ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధర్మానాయక్, హైకోర్టు అడ్వకేట్ కే శ్రీనివాసరావు, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ బాల్ నాయక్, గిరిజన జేఏసీ జాయింట్ యాక్షన్ నేత రవి రాథోడ్ లు మాట్లాడారు. గోపన్ పల్లి తండాలోని సర్వేనెంబర్ 127 నుంచి 168 వరకు గల 439 ఎకరాల గిరిజనుల భూములను ప్రభుత్వం సేకరించేందుకు సిద్ధం అవ్వడం ఆందోళనకరమన్నారు. ఈ భూములపై 2009లో హైకోర్టు వెళ్లగా 2024 మార్చిలో రైతులకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. తీర్పు ప్రకారం 2013 సెక్షన్ 6 ల్యాండ్ ఎక్విజేషన్ యాక్ట్ ప్రకారం భూములను ప్రభుత్వం సేకరించలేదని కోర్టు తెలిపిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఐటి పార్కు కోసం కోర్టు తీర్పుకు విరుద్ధంగా భూసేకరణ చేపట్టడం అన్యాయమన్నారు. 90 శాతం మంది రైతులు ఒప్పుకుంటే ప్రజాపయోగకరమైన పనుల నిమిత్తం భూములు తీసుకోవచ్చునని నిబంధన ఉందన్నారు. కానీ ప్రభుత్వం వీటిని తుంగలో తొక్కి బలవంతంగా సేకరించినందుకు ముందుకు రావడమే కాకుండా దాదాపు 72 గిరిజన కుటుంబాల రైతుల భూముల అమ్ముకోకుండా ప్రొహిబిషన్ లిస్టులో పెట్టడం సిగ్గుచేటు అన్నారు. తాము భూములు వదలమని, తమ భూములు సేకరిస్తే ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. తన విధానంపై ప్రభుత్వం పునర్ ఆలోచన చేసుకోవాలని కోరారు. భూసేకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని గిరిజన రైతులను కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు విజ్ఞప్తి చేశారు.

## దైశానికి సైనికులే శ్రీరామరక్ష



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సరిహద్దుల్లో పోరాడుతున్న భారత సైనికులకు విజయం మరియు మంచి ఆరోగ్యం కావాలని కోరుతూ ఈ రోజు బౌద్ధనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో అంబర్ నగర్ లోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి ప్రార్థిం చారు. స్థానిక అర్చక బృందాలు మరియు ఆధ్యాత్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## జీవనది ఫౌండేషన్ రోడ్ సెప్టి కార్యక్రమం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఈమధ్యకాలలో రోడ్ ప్రమాదాలు ఎక్కువ గా జరుగుతున్న కార ణంగా జీవనది ఫాం డేషన్ రోడ్ సెప్టి కార్య క్రమమ్ నిర్వహించారు. ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించి ఆటో వేనక బాగంలో స్టికర్ల్ అతికించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకరాలు ఇంటి లక్ష్మీ దుర్గ తెలియజేశారు. కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది సంధ్య లక్ష్మి, కవిత, రఘుప్రియ పాల్గొన్నారు.

## గడ్డి అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీ అరవింద సుబ్రహ్మణ్యం స్వామిజి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శ్రీ కంచి కామకోటి పీఠం, ధర్మాధికారి శ్రీ అరవింద సుబ్రహ్మణ్యం గడ్డి అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానాని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ వూర నరసింహ సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. పాల్ది శ్రీనివాస్, వక్కలంక శ్రీనివాస్ రావు, వసంత్ మనోహర్, ఎస్ ఆర్ శ్రీనివాస్, బచ్చు సత్యనారాయణ, భక్తులు ఆయనను దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ధర్మాధికారి శ్రీ అరవింద సుబ్రహ్మణ్యం స్వామికి దేవాలయాన్ని కల్యాణ /వ్రత మండపాలను చైర్మన్ పూర్తి వివరాలు తెలియచేసారు. చైర్మెన్ గ మే 18 న జరిగే ఎన్నికల గురించి మే 28 నాడు 108 వెండి కలిశాలతో స్వామి వారికి అభిషేక కార్యక్రమము ఉంటుందనీ, అట్టి కార్యక్రమానికి ధర్మాధికారి శ్రీ అరవింద సుబ్రహ్మణ్యం స్వామి జీ నీ ఆలయ కమిటీ పక్షాన చైర్మన్ ఆహ్వానం పలికారు.

## కెపిహెచ్బి కాలనీలో ఎగ్జిబిషన్ ప్రారంభం

**నెక్సస్ మాల్ సమీపంలో కాశ్మీర్ జలకన్య (ఎగ్జిబిషన్) ఎక్స్‌పో-2025**





కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి సర్కిల్ కెపిహెచ్బి కాలనీ మలేషియా టౌన్ షిప్ ఎదురుగా ఉన్న నెక్సస్ మాల్లో సోమవారం కాశ్మీర్ జలకన్య (ఎగ్జిబిషన్) ఎక్స్పో-2025 ను ప్రారంభించినట్లు నిర్వాహకులు వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళపూడి రాజశేఖర్ రెడ్డి (ఎం. రాజా రెడ్డి) మార్గనిర్దేశం చేసే సంస్థ. దాదాపు 300 మంది ఉద్యోగులు తమ కళాత్మకతతో రాష్ట్రాలలోని వివిధ మూలల నుండి పాల్గొన్నట్లు తెలిపారు. అదేవిధంగా కాశ్మీరీ మైనస్ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి ప్రత్యేకించబడిన జలకన్య (ఫిలిప్పీన్స్ నుండి మత్స్యకన్యలు) థీమ్‌తో కాశ్మీరీ సూక్ష్మచిత్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అండర్ ఆన్ రూఫ్ షాపింగ్ ఫెస్టివల్‌లో వివిధ రాష్ట్రాల కళలు , సంస్కృతి నగరాల మూలల్లో ప్రదర్శనలో ప్రజలు పాల్గొంటున్నారని తెలిపారు. గెయింట్ వీల్, బ్రేక్ డ్యాన్స్, కొలంబస్ వంటి వినోద సవారీలు పిల్లలతో మరెన్నో రైడ్‌లు అందుబాటులోకి ఉంటుందని తెలిపారు.

## నాయిని జయంతి...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మాజీ హెూమ్ మంత్రి నాయిని నర్సింహారెడ్డి 85వ జయంతి కార్యక్రమం బాగలింగంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొన్నారు.

## చెస్‌లో సత్తా చాటుతున్న మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మనవడు పట్లోళ్ళ ఇంద్రారెడ్డి

**ఏయూరప్ లో జరిగిన ఇంటర్నేషనల్ రాపిడ్ చెస్ టోర్నమెంట్లో సిల్వర్ మెడల్ 1804 చెస్ ఫిడే పాయింట్లతో ర్యాంకింగ్లో మరింత ముందుకు...**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: చెస్ ఫిడే రేటింగ్స్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మనవడు పట్లోళ్ళ ఇంద్రారెడ్డి సత్తాచాటాడు. గతవారం యూరప్ బాస్నియాలో జరిగిన ఇంటర్నేషనల్ రాపిడ్ చెస్ టోర్నమెంట్లో సిల్వర్ మెడల్ సాధించి 400 ఫిడే పాయింట్లను పెంచుకొని 1804 పాయింట్స్ తో ఫిడే రేటింగ్స్ లో తన ప్రతిభను కనబరిచాడు. సోమవారం జూబ్లీహిల్స్ లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో ఫిడే రేటింగ్స్ లో టాప్ స్థానాల్లో ఉన్న చెస్ క్రీడాకారులతో ఒకేసారి పదిమందితో చెస్ టోర్నమెంట్ ను ఆడాడు. అంతేకాకుండా గ్రాండ్ మాస్టర్ మరియన్ పెట్రోవ్ తో కలిసి చెస్ ను ఆడుతూ గ్రాండ్ మాస్టర్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. కేవలం 5 నెలల్లో అత్యధిక పాయింట్లను తన రేటింగ్స్ ను పెంచుకొని సిల్వర్ మెడల్ సాధించడం సంతోషంగా ఉందని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్యసురేష్ తెలిపారు. చెస్ లో గ్రాండ్ మాస్టర్ అవ్వడమే లక్ష్యమని, ఏకాగ్ర చెస్ అకాడమీ, నా తల్లిదండ్రులు పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి విశాలి స్రవంతి, నానామ్మ సబితా ఇంద్రారెడ్డిల ప్రోత్సాహం మరువలేనిదని పట్లోళ్ళ ఇంద్రారెడ్డి అన్నారు.

## నాయిని జయంతి. ..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకులు భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు తెలంగాణ కార్మిక శాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి జయంతి సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్లోని జవహర్ స్కూల్ వద్ద భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు పున్న సత్యనారాయణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ గారు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి శ్రీనివాసరెడ్డి నరసింహారెడ్డి తనయుడు దేవేందర్ రెడ్డి గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు ముదారపు రాకేష్ కుమార్, పోతుల శ్రీకాంత్,ఆకుల శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్ గుప్త,ముచ్చకుర్తి ప్రభాకర్,పాశం రవి,జి వెంకటేష్, కిరణ్ కుమార్,వంశీ, హనుమంతు, రత్నయ్య,నరసయ్య, సత్యనారాయణ, సురేష్,అమర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ సిఐ నరసింహారాజుకు అభినందనలు తెలిపిన.. రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :నేరాలు అరికట్టడంతోపాటు పోలీసుల పనితీరుపై స్థానిక ప్రజల అభిప్రాయ సేకరణతో బాలానగర్ పోలీస్ స్టేషన్ ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా టి.నరసింహ రాజు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బి. రంగారావు బాలా నగర్ పోలీస్ స్టేషన్లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో చూపిన నిబద్ధతకు ప్రతిఫలంగా ఉత్తమ స్టేషన్ సిఐగా ఎంపికైరని తెలిపారు. సిఐ నరసింహ రాజు నిబద్ధత, నిజాయితీ, సేవాభావాలకు ఇంత గొప్ప గుర్తింపు దక్కటం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హై రిస్క్ ప్రెగ్నెన్సీ పై సిఎంఈ..

## సురక్షిత మాతృత్వం,నవజాత శిశు ఆరోగ్యం పై దృష్టి సారించిన మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్




హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ఆధ్వర్యం లో హై రిస్క్ ప్రెగ్నెన్సీపై సిఎంఈ (కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్)కార్యక్రమం విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి నిపుణులు, పీడియాట్రిషన్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఆరోగ్యరంగ నిపుణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ ఒబ్జెట్రిషియన్, గైనెకాలజిస్ట్ నిపుణురాలు డాక్టర్ బాలాంబ మాట్లాడుతూ,హై రిస్క్ గర్భధారణలు పెరిగిపోతున్న నేపధ్యంలో సమయానుకూలమైన శిక్షణ క్లినికల్ అవగాహన ఎంతో అవసరం..మెడికవర్ ఆసుపత్రులు ఈ రంగంలో ముందుండి మాతృ-శిశు ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహిస్తున్నందుకు అభినందనలు" తెలిపారు. ఎఫ్ఓజిఎస్ఐ మాజీ అధ్యక్షురాలు డాక్టర్ శాంత కుమారి మాట్లాడుతూ,ఈ రోజుల్లో మాతృ ఆరోగ్యం సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇలాంటి సిఎమ్ఈ ల ద్వారా వైద్య నిపుణులు నైపుణ్యాలను మెరుగుపర్చుకొని సురక్షిత వైద్యం అందించగలుగుతారు"అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ నెయోనటాలజీ పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగే మాట్లాడుతూ,"హై రిస్క్ ప్రెగ్నెన్సీ లో ఫలితాలు డెలివరీతో ఆగవు. శిశువుకు తగిన నెయోనటల్ కేర్ చాలా అవసరం..మా సమగ్ర విధానం ద్వారా తల్లి శిశువుకు ఉత్తమ చికిత్స అందిస్తున్నాం. అన్నారు. కన్సల్టెంట్ ఒబ్జెట్రిషియన్, గైనెకాలజిస్ట్ డాక్టర్ మీనాక్షి మాట్లాడుతూ,"జెస్టేషనల్ డయబెటిస్, ప్రీ ఎక్లాంప్షియా, ప్రీటర్మ్ లేబర్ లాంటి సమస్యల పరిష్కారానికి ముందుగానే గుర్తించడం ముఖ్యం. ఈ సిఎమ్ఈ ద్వారా తాజా మార్గదర్శకాలు వాస్తవ అనుభవాలను పంచుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి,డాక్టర్ రాగా రెడ్డి, డాక్టర్ సింధూరి వంటి ప్రముఖులు శాస్త్రీయ సెషన్లు, ప్యానెల్ డిస్కషన్ లు నిర్వహించారు. మోడరేటర్లుగా డాక్టర్ రాధికా,డాక్టర్ కృష్ణ కుమారి, డాక్టర్ సావిత రాథోడ్, డాక్టర్ సురేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ మాతృ-శిశు ఆరోగ్య సంరక్షణలో అత్యుత్తమ సేవలతో పాటు విద్యా కార్యక్రమాల ద్వారా వైద్యరంగ అభివృద్ధికి కట్టుబడి ఉన్నదని ఈ సందర్భంగా తెలిపారు.

## బౌద్ధనగర్‌లో ప్రభుత్వ అనుమతులు అతిక్రమించి నిర్మాణాలు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: వారాసిగూడ బౌద్ధనగర్ పరిధిలో ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఒకరేమో వారాసిగూడా పోలీస్ స్టేషన్ వెనకాల వీధిలో పాత నిర్మాణం పైన ప్రభుత్వ అనుమతులను అతిక్రమించి కొత్తగా నిర్మాణం కొనసాగిస్తున్నారు. పది రోజుల క్రితమే పక్కన అనుమతులు లేని అంతస్తులను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. మరొకటి పాత అపోలో స్కూల్ ఎదురుగా మరొక పరిమితులు మించి నిర్మాణాలు వీటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులకు టౌన్ ప్లానింగ్ అధికారులను కోరుతున్నారు.

# సమాజ సేవకుడు

## ఎండి సయ్యద్ ఇమామ్ జన్మదిన వేడుకలు..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ సంఘ సేవకుడు, మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్, గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమామ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ కార్యాలయంలో సంస్థ సభ్యులు అభిమానులు స్నేహితులు శ్రేయోభిలాషుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇమామ్ జన్మదిన సందర్భంగా మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో పేద రోగులకు వారి కుటుంబ సభ్యులకు అల్పాహారాన్ని అందజేశారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గత వారం రోజుల క్రితం జన్మ దినోత్సవ సందర్భంగా గ్రేటర్ కుటుంబ సభ్యులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించి ఎన్టీఆర్ ట్రస్టుకు అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాలకు చేయూతనిస్తూ ఆదుకోవాలని సూచించారు. గత ఆరు సంవత్సరాలుగా జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు పండగ తమ సంస్థ ఉంటుందని ఆయన తెలిపారు. సయ్యద్ ఇమామ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అవని ఇన్ఫ్రా డెవలపర్స్ ఎండి చంద్రమౌళి, గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్ ఎం నర్సయ్య, వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ, డైరెక్టర్లు సిహెచ్ వీరారెడ్డి, జావేద్, శ్రీధర్, బాబురావు, జిలాని భాష, జశ్వంత్ కుమార్, వెంకట్, కమల్, మాధవి, సుధా, కే వెంకటేశ్వర్లు, సోమయ్య, బిక్షపతి, కె ఎన్ రావు, గోపీనాథ్ తదితరులు ఉన్నారు.

## గద్దర్ అన్న ఐకాన్ అవార్డు అందుకున్న డాక్టర్ వసంత రాయలు ప్రజాపతి పురస్కారం అందజేసిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్




వనస్థలిపురం, మేజర్ న్యూస్ః సామాజిక సేవకులు డాక్టర్ వీర బోగ వసంతరాయలు ప్రజాపతికి అరుదైన గద్దర్ అన్న ఐకాన్ అవార్డు 2025 పురస్కారం దక్కింది. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా సమాజానికి తమ వంతు సేవా కార్యక్రమాలు అందిస్తున్న ప్రముఖులకు సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో జానపదం మా ప్రాణపదం గద్దర్ అన్న ఐకాన్ అవార్డు 2025 పురస్కారాలు అందజేసింది. అందులో భాగంగా బిఎం బిర్లా సైన్స్ సెంటర్ ఆడిటోరియంలో అవార్డు ప్రధాన ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ విప్ పి.మహేందర్‌రెడ్డ, మాజీ కేంద్ర మంత్రి ఎస్. వే ణుగోపాలచారి, తెలంగాణ టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక రథసారథి చైర్మన్ వెన్నెల గద్దర్ లు పాల్గొని అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్‌కుమార్ చేతుల మీదుగా సామాజిక కార్యకర్త డాక్టర్ వీరబోగ వసంత రాయలు గద్దర్ అన్న ఐకాన్ అవార్డు పురస్కారం అందుకున్నారు. అవార్డు తనకు దక్కడం పట్ల సంతోష ం వ్యక్తం చేస్తు తన సామాజిక సేవలను గుర్తించి అవార్డు అందజేసినందకు మరింత ఉత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని డాక్టర్ వీరబోగ వసంతరాయలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఘనంగా కొత్త రవీందర్‌గౌడ్ పుట్టిన రోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు, అభిమానులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ పార్టీల నాయకులు, అభిమానులు కొత్త రవీందర్‌గౌడ్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి,
జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, నాయిని శ్రీకాంత్‌రెడ్డి, నక్క రాజేష్, చిట్టిప్రోలు రవికుమార్, అరుణ్ జోగి, గంగాపురం రామాంజనేయులు, కాటం క్రాంతిగౌడ్, బద్దం రాంరెడ్డి, కొత్త మనోజ్‌గౌడ్, కాకర్త చైతన్య తదితరులు పాల్గొన్నారు.





ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సిఫెల్ కాలనీ గ్రౌండ్ లో క్రికెట్, షెటిల్ పోటీలను సోమవారం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ, కిషోర్,కృష్ణ, ఓం రాజ్, చంద్రకాంత్, జగన్మోహన్, పెద్ది రాజు,ఆనంద్, సంధ్యా, వాణి,చంద్రకళ,సోమయ్య, హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్

## తల్లి ప్రేమ ఎంతో స్వచ్ఛమైనది సాయిబాబా చౌదరి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :

తల్లి నుంచి ఓర్పు, సహనం, ప్రేమ, త్యాగం వంటి ఎన్నోసుగుణాలను మనం నేర్చుకుంటామని కేపీహెచ్బీ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి అన్నారు. మదర్స్ డే దినోత్సవ సందర్భంగా కేపిహెచ్బి కాలనీ ఆరో ఫేస్ లో టీ. రేఖా రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాయిబాబా చౌదరి హాజరై కేక్ కట్ చేసి మదర్స్ డే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లి ప్రేమకు ఎలాంటి కల్మషం ఉండదని ఆ ప్రేమను వెలకట్టలేమని ఏమీ ఆశించకుండ ప్రేమను పంచేది అమ్మ అని అన్నారు. సృష్టిలో అమ్మను మించిన దైవం లేదన్నారు. ఎంత కష్టమైనా పిల్లల భవిష్యత్తు కోసం జీవితాన్ని మాతృమూర్తి అంకితం చేస్తుందని అలాంటి తల్లి ప్రత్యేకతను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ, రమారెడ్డి, సుజాత, జి లక్ష్మి, దేవి, సరోజ, శ్రీదేవి, అనంత, శివలీల, లాస్య, కృష్ణవేణి, శిరీష, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# కష్టమర్ల నమ్మకమే వ్యాపారాభివృద్ధికి నాంది మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సయ్యద్ పాషా



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ జడ్పీ రోడ్ భవిష్య స్కూల్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన ఇండియన్ బజార్ సూపర్ మార్కెట్ ను సోమవారం మాజీ వార్డ్ కమిటీ సభ్యులు మొహమ్మద్ సయ్యద్ పాషా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన వస్తువులను సరసమైన ధరలకు వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులు ఎండి నజీర్, ఎండి చాంద్ బాషా లకు సూచించారు. వచ్చిన వినియోగదారులకు ఒకే చోట ప్రతి వస్తువు లభించడం లో ఇండియన్ బజార్ దోహదపడుతుందని పేర్కొన్నారు. కష్టమర్ల నమ్మకం వ్యాపార అభివృద్ధికి నాంది పలుకుతుందని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ మావద్ద ఉంచిన ప్రతి వస్తువుకు మార్కెట్ ధర మీద తక్కువ రేటును ముందే నిర్ణయించి ఉంచుతామని, అందుకే కస్టమర్లు మా సేవలను వినియోగించుకుంటానికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు అని అన్నారు. కార్యక్రమం లో అల్తాఫ్, రమేష్, మోయిన్, హకీం తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో నర్సుల సేవలు వెలకట్టలేనివి..

## రాందేవ్ రావు ఆస్పత్రిలో ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవం వేడుకలు

విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని లక్ష్మి కమలాకర్ తెలిపారు. ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా రాందేవరావ్ ఆసుపత్రిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ విభాగంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమైనది అన్నారు. నర్సులు అందించే సేవలు దైవికమైనవి... అందువల్ల నర్సింగ్ వృత్తిని నోబెల్ ప్రొఫెషన్ అంటారు. ఈ నర్సులను సత్కరించడం అంటే దేవుడిని సత్కరించడంతో సమానం అని అన్నారు. ఇలాంటి విషయాల్లో రాందేవరావ్ ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుంది అని అన్నారు. అనంతరం మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్ రాందేవరావ్ ఆసుపత్రిలోని నర్సులు అందరు కూడా ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా, ఒక సిస్టర్ నిర్మల ను ఆదర్శంగా తీసుకొని నర్సులు వాళ్ల అడుగుజాడల్లో నడవాలని అన్నారు. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం పెద్దల్ని గౌరవించడం అనేది ఒక ఆచారం. అందులో భాగంగా విశ్రాంతి నర్సులైన సిస్టర్స్ రాహేల్, కమల చార్లెస్, సరస్వతి ని, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన మోరే ని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఫ్లోరెన్స్



నైటింగేల్ ప్లెడ్జ్ ను రాందేవ్ అసిస్టెంట్ నర్సింగ్ సువరింటెండెంట్ పి.శోభ రాణి అందరితో విజయవంతంగా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సులను, శివానంద రిహాబిలిటేషన్ నర్సులను, కుముదిని దేవి నర్సింగ్ కాలేజ్ సిబ్బందిని, విద్యార్థినిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి డాక్టర్లు, స్పెషల్ డాక్టర్లు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఆసుపత్రి సీఈవో యోబు తెలిపారు.

# టాటా సోల్‌ఫుల్ రాగి బైట్స్ క్రీమ్ వేఫర్ ఆవిష్కరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పిల్లల ఆరోగ్యానికి మేలుగా నిలిచేలా రూపొందించిన సరికొత్త స్నాక్‌ను టాటా గ్రూప్‌కు చెందిన టాటా సోల్‌ఫుల్ కంపెనీ ప్రవేశపెట్టింది. చిరుధాన్యాలతో తయారైన 'రాగి బైట్స్ క్రీమ్ వేఫర్' పేరుతో ఈ ఆరోగ్యకరమైన ఉత్పత్తిని మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. "నో జంక్, క్రీమీ క్రంచ్" అనే ట్యాగ్‌లైన్‌తో విడుదలైన ఈ వేఫర్లు పిల్లలతోపాటు తల్లిదండ్రులకూ నచ్చేలా ఉండేలా రూపొందించినట్లు సంస్థ పేర్కొంది. పోషక విలువలతో కూడిన ఈ వేఫర్లు మైదా లేకుండా, జొన్నల ఆధారంగా తయారు చేసినట్లు వెల్లడించింది. ఫ్లేవర్ ఫిల్లింగ్‌తో రుచికరంగా ఉండే ఈ వేఫర్లు ఆరోగ్యాన్ని కాపాడతాయని సంస్థ స్పష్టం చేసింది. ముఖ్యంగా పిల్లలు ప్రాథమిక వినియోగదారులైతే, తల్లిదండ్రులు నిర్ణయకర్తలుగా ఉన్నందున వారి అవసరాలకు అనుగుణంగా ఈ ఉత్పత్తిని రూపొందించినట్లు తెలిపింది. రూ.5 ధరతో 10 గ్రాముల చిన్న ప్యాక్, రూ.50తో 50 గ్రాముల మల్టీ-సర్వ్ ప్యాక్‌లు అందుబాటులో ఉండనున్నాయి. చీజ్, చాక్లెట్, స్ట్రాబెర్రీ, ఆరెంజ్ వంటి రుచులలో వీటిని తీసుకువచ్చారు. అన్ని వయస్సుల వినియోగదారులకు సరిపోయేలా, ధరల పరంగా కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని సంస్థ తెలిపింది. ఇప్పటికే ప్రసారమవుతున్న టీవీ ప్రకటనలలో ఈ కొత్త వేఫర్‌ల సందేశాన్ని జోడించి, పిల్లల ఛానళ్లలో విస్తృతంగా ప్రచారం చేస్తోంది. షాపుల్లో శాంపిల్‌ల పంపిణీ ద్వారా వినియోగదారులకు అవగాహన కలిగించేందుకు కూడా చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా టాటా సోల్‌ఫుల్ సిఎమ్ఓ రసిక ప్రశాంత్ మాట్లాడుతూ %-% "ఇప్పటి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆరోగ్యకరమైన, రుచికరమైన మరియు సరసమైన చిరుతిండుల అవసరాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాగి బైట్స్ క్రీమ్ వేఫర్‌ను రూపొందించాం. ఇది ఆరోగ్యం, రుచి, సౌలభ్యం అన్నింటినీ కలగలిపిన వినూత్నమైన స్నాక్" అని పేర్కొన్నారు. పరంపరాగత ధాన్యాలతో ఆధునికతను మేళవిస్తూ ఆరోగ్యకరమైన చిరుతిండుల తయారీలో టాటా సోల్‌ఫుల్ ముందంజలో కొనసాగుతుందని సంస్థ ప్రకటించింది. ఈ నూతన ఉత్పత్తి ద్వారా ఆరోగ్యకరమైన ఆహార సంస్కృతిని దేశ వ్యాప్తంగా విస్తరించేందుకు తమ ప్రయత్నం కొనసాగుతుందని స్పష్టం చేసింది.

# జగ్గారెడ్డి...నోరు అదుపులో పెట్టుకో : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మండిపడ్డారు. సోమవారం ఆమె, శామీర్ పేటలో ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లా డుతూ, జగ్గారెడ్డి...నోరు అదుపులో పెట్టుకో వాలని, లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం నడపడం చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని, మీ కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే తెలంగాణలో రోడ్ల మీద పాకిస్తాన్ జెండాను వేసి, కాళ్లతో తొక్కాలని సవాల్ విసిరారు. ఒకవైపు సైనికులు యుద్ధం చేస్తుం టే దేశం మీద, సైనికుల మీద విషం కక్కుతు న్న వాళ్ళని అరెస్టు చెయ్యక పోతే వారిని గౌరవించినట్టు అవుతుందని, దేశద్రోహులను వెనకేసుకొచ్చినట్టు అవుతుందన్నారు. మీ కళ్ళముందే తెలంగాణ రాష్ట్రంలో పాకిస్తానీ లు, రోహింగ్యాలు, బంగ్లాదేశీయులు తిరుగు తుంటే వాళ్లకు రాచ మర్యాదలు చేసి ఓటర్లు గా మార్చుకుంటున్న తీరుని కార్పొరేటర్ విమర్శించారు. భారత ప్రజల కోసం, మల్కాజిగిరి ప్రజల కోసం కొట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్ ని



పరుష పదజా లంతో మాట్లాడిన జగ్గారెడ్డికి, కెసిఆర్ కి పట్టిన గతి పడుతుందని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ హెచ్చరించారు.

# విశ్వకర్మ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విశ్వకర్మ జేఏసీ ఏర్పాటు సమావేశం రాయబండి పాండురంగ చారి అధ్యక్షతన కోఠి లోని బీసీసీఈ సాధికారత భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశ్వకర్మ జేఏసీ లీగల్ అడ్వైజర్ పాలోజు విజయలక్ష్మి పాల్గొని మాట్లాడారు. విశ్వకర్మలు రాజకీయంగా ఎదిగిన నాడే విశ్వకర్మ జాతి బాగుపడుతుందని అన్నారు. అన్ని రంగాలలో విశ్వకర్మలు ముందుకు సాగడానికి జేఏసీ ప్రధాన పాత్ర పోషించాలని జేఏసీ నేతలను కోరారు. విశ్వకర్మ జేఏసీ సమావేశంలో నూతన కమిటీని 36 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాసోజు శంకరమ్మ ను జేఏసీ గౌరవ అధ్యక్షులుగా, బై రోజు మల్లేశం, దాసోజు కృష్ణమాచారి, చేరాల జలంధరాచారి లను సలహాదారులుగా, రాయబండి పాండురంగ చారిని విశ్వకర్మ జేఏసీ చైర్మన్ గా, శ్రీరామోజు బాల నరసింహ చారిని కోశాధికారిగా, అందోజు శంకరాచారి, నందిపేట రవీంద్ర చారి, దాసోజు లలిత, కొత్తోజు సంతోష్ కుమార్, బెజ్జంకి ప్రభాకరాచారి లను కన్వీనర్స్ గా, తొవిటి సదానంద చారి, పూసల శ్రీకాంతాచారి, బొడ్డుపల్లి కోటేశ్వర చారి, రుద్రోజు పురుషోత్తం చారి, తూములూరి సత్యనారాయణ చారి, మారోజు సోమాచారి, కొండోజు శ్రీనివాస్, కనపర్తి లక్ష్మణాచారి, గన్నోజు రవికుమార్, పర్వతం సైదాచారి, పోలోజు విద్యాచారి, గడగోజు శంకరాచారి, అనుముల శ్రీనివాస్ లను వైస్ చైర్మన్లుగా ఎన్నుకోవడం జరిగింది, మల్లోజు శేఖరాచారి, వడ్ల అరుణ, మారోజు సునీల్ కుమార్, ఫిరంగి ధర్మాచారి, తంగేళ్లపల్లి వినయ్, పూసల ప్రవీణ్ చారి, మోత్కూరు మల్లాచారి, కాశోజు సంతోష్ కుమార్, చిన్నోదు నరసింహ చారి, ఐల సోమ నరసింహ చారి, పోలోజు స్వామి చారి, కాసుల కిరణ్ కుమార్లను కో కన్వీనర్స్ గా ఎన్నుకోవడం జరిగింది. వెంకటాచారి, రాయబండి కరుణాచారిలను సాంస్కృతిక సారథులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు త్వరలోనే కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చైర్మన్ రాయబండి పాండురంగాచారి, కన్వీనర్ అందోజు శంకరాచారి, కోశాధికారి శ్రీరామోజు బాల నరసింహాచారి పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం

## ప్రత్యేక పూజకు హాజరైన ఎంపీఆర్'



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ బీరప్ప గడ్డ లోని శ్రీ తేనె లక్ష్మీ నరసింహ స్వామి ఆల యంలో సోమ వారం లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, ఊరేగింపు, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,ఆగం రెడ్డి, అమరేశ్వరి, సుశీలమ్మ,గీత,సుబ్బారావు,నాగరాజు,టైలర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ బస్తీ దావాఖానా లో పనిచేస్తున్న నర్సులకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు విక్టరీ జోష్, మనోహర్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. -కాప్రా, మేజర్ న్యూస్:

## బుద్ధుడు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణించాలి : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ :బుద్ధుడు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ ప్రయాణించాలని, బాహ్య శత్రువుల కంటే, మన అంతర్గత అహంకారాన్ని జయించడం గొప్ప విజయమని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. సోమవారం 130 సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ లోని "నక్షిణ్ బుద్ధ విహార్" దేవాలయంలో నిర్వహించిన బుద్ధ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోపంతో కాకుండా శాంతి, సహనంతో ప్రపంచాన్ని జయించవచ్చని, బాహ్య శత్రువుల కంటే, మన అంతర్గత అహంకారాన్ని జయించడం గొప్ప విజయమని మానవాళికి దిశానిర్దేశం చేసిన గొప్ప మార్గదర్శకులు గౌతమ బుద్ధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బుద్ధ దేవాలయం కమిటీ అధ్యక్షులు యశ్వంత్ జోన్డేల్, ఉపాధ్యక్షులు భీమ్ రావు కాండే, ప్రధాన కార్యదర్శి దిలీప్, జే. గౌతమ్, డబ్ల్యూ. దమ్మానం, కె. బాలాజీ, నాయకులు పెద్ద వెంకట స్వామి, గుబ్బల లక్ష్మీనారాయణ, కావలి రవి, వల్లీ భాయ్, జాంగీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ మరింత బలోపేతానికి కృషి చేయాలి

**సిహెచ్ దశరథ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ మరింత బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. దశ రథ్ పిలుపునిచ్చారు. సోమవారం వినాయ క్ నగర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వ హించిన మహాసభలో ఆయన మాట్లాడు తూ... మల్కాజిగిరి ప్రాంతంలో సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలే పరిష్కారంగా ప్రతిన బూని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజ ల జీవన ప్రమాణాలు మెరుగు పరచడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమై నాయని విమర్శించారు. మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు రొయ్యల గిరిజ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. మహిళలను అడ్డం పెట్టుకొని వ్యాపారం చేస్తారా అని ప్రశ్నించారు. దేశంలో మహిళల అంగంగా ప్రదర్శన నిర్వహించడం, ఈ పోటీల ద్వారా ప్రజలకు ప్రభుత్వం ఏ సందేశం ఇస్తుందన్నారు. మహిళలను పూజించే ఈ దేశంలో ఈ చర్య దేశ రాజకీ యాలను పూర్తిగా బ్రష్టు పట్టి పోయాయన డానికి నిదర్శనమన్నారు. యుద్ధ కథనరంగం లో దూసుకుపోతున్న కల్నల్ సోఫియా ఖురే సి, వింగ్ కమాండర్ హామీరా సింగ్ మనకు ఆదర్శమని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ నేరేడ్ మెట్ కార్యదర్శిగా జే. వెంకటర మణ, వినాయక్ నగర్ కార్యదర్శిగా ఎండి యూసుఫ్, సహకార దర్శిగా బండారి కలమ్మ, భరత్ నగర్ శాఖ కార్యదర్శిగా ఎస్.కె అజీజ్, నిర్మల్ నగర్ కార్యదర్శిగా డి.రమణీలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కె.అశోక్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అబ్దు ల్ ఘని, కొంగ ప్రభాకర్, కే.కవిత టి.వెంకటేష్, బి.పద్మావతి, వి.మధు, కే.రమాదేవి, జె.నిర్మ ల,వి.లక్ష్మి,కే.పవన్ పాల్గొన్నారు

## శ్రీ లలిత త్రిపుర సుందరి హోమం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బ్రమరాంబిక నగర్ లో సోమవారం శ్రీ లలిత త్రిపుర సుందరి హోమం జరిగింది. గురువు రవి పర్యవేక్షణ లో లక్ష (శత సహస్ర ) లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పూలమాలల తో అలంకరణ చేశారు. అతి త్వరలో రాను న్న వైశాఖ పౌర్ణమి పురస్కరించుకుని శ్రీ విద్యా పంచదశి శ్రీ లలిత త్రిపుర సుందరి హోమంనిర్వహించినట్లు రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగధీష్ గౌడ్, శ్రీనివాస్,శాస్త్రి, లక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హెడ్, నెక్ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ హెమటాలజిస్ట్ డాక్టర్ క్రిపా బజాజ్**

హైదరాబాద్, మేజర్ న్యూస్: హెడ్, నెక్ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ %డ% హెమటాలజిస్ట్ డాక్టర్ క్రిపా బజాజ్ తెలిపారు. ఈ క్యాన్సర్ నోరు, గొంతుక, వాయిస్ బాక్సు, నాసికా కుహరం, సైనసులు వంటి ప్రాంతాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఈ క్యాన్సర్‌ను సాధారణంగా ప్రారంభంలో గుర్తించబడదన్నారు. ఎందుకంటే, వీటి లక్షణాలు సూక్ష్మంగా ఉంటాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ క్యాన్సర్ అతిపెద్ద సమస్యగా మారుతుందన్నారు. ప్రారంభంలో వైద్య సలహాలు తీసుకుంటే చికిత్స ఫలితాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ఈ క్యాన్సర్ లక్షణాలను ప్రజలు చాలా చిన్నవిగా భావిస్తున్నారని తెలిపారు. ప్రారంభ దశ లక్షణాలలో ప్రధానంగా గొంతు నొప్పి, గొంతు బొంగురుపోవడం, మింగడం కష్టంగా మారడం, నమలేటప్పుడు నొప్పి, చెవిలో నొప్పి వంటివి ఉంటాయన్నారు. కొందరిలో బరువు తగ్గడం, మెడలో గడ్డ కనిపించడం ఉంటాయన్నారు. గడ్డలు కనిపించడం, మింగడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు ఉంటే.. అప్పటికే క్యాన్సర్ వ్యాపించి ఉండే అవకాశం ఉంటుందన్నారు. దీని వల్ల చికిత్స కష్టమవుతుందని తెలిపారు. ఈ క్యాన్సర్ అభివృద్ధి కావడానికి అనేక అంశాలు దోహదపడతున్నాయని చెప్పారు. పొగాకు వినియోగం (ధూమపానం, నమలడం రెండూ), అధిక ఆల్కహాల్ వినియోగం అన్నారు. ఇవి ప్రాథమిక ప్రమాద కారకాలన్నారు. పొగాకు ఉత్పత్తుల్లో ఉండే కార్సినోజెన్స్ (క్యాన్సర్ కలిగించే రసాయనాలు) నోరు, గొంతుక, వాయిస్ బాక్సులోని కణాలను నాశనం చేస్తాయన్నారు. ఈ ప్రభావం దీర్ఘకాలంలో క్యాన్సర్‌ను కలిగిస్తుందన్నారు. ధూమపానం, మద్యపానం కలయిక ఈ ప్రమాదాన్ని మరింత పెంచుతుందన్నారు. పొగాకు, మద్యం వల్ల కాకుండా, హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్పీవీ) కూడా ఇటీవల తల, మెడ క్యాన్సర్లకు ప్రధాన కారణంగా మారుతుందన్నారు. ఇది ముఖ్యంగా గొంతు వెనుక భాగాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ఈ హెచ్పీవీ బారిన పడుతున్న వారు ధూమపానం, మద్యపానం అలవాటు లేని, ఆరోగ్యంగా ఉన్న యువత ఉండటం గమనార్హం అన్నారు. ఇది క్యాన్సర్ గురించి ముందుగానే పరీక్షలు చేయించుకోవడం, ప్రివెన్షన్ చర్యలు తీసుకోవడం ఎంత ముఖ్యమో సూచిస్తుందని తెలిపారు. ఈ క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయడానికి అనేక కారణాలు కలవన్నారు. గొంతు నొప్పి వంటి లక్షణాలను జలుబు, అలర్జీగా భావిస్తున్నారన్నారు. దీంతో వైద్య సలహా తీసుకోవడంలో ఆలస్యం జరుగుతుందన్నారు. కొందరు క్యాన్సర్ అని తెలిసినా భయంతో వైద్య పరీక్షలు చేయించుకోవడం లేదన్నారు. కొంతమంది వ్యక్తులు లక్షణాలు వాటంతట అవే తగ్గిపోతాయని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ క్యాన్సర్‌కు సంబంధించిన నిర్దిష్ట లక్షణాలపై అవగాహన లేకపోవడం వల్ల కూడా సరైన సమయంలో గుర్తించడం లేదన్నారు. దగ్గు, గొంతు నొప్పి వంటి హెచ్చరిక సంకేతాలు పట్టించుకోకపోవడం వల్ల క్యాన్సర్ తీవ్ర స్థాయికి చేరే వరకు చికిత్స ప్రారంభం కావడం లేదన్నారు. ఈ క్యాన్సర్ చికిత్స దాని దశ, స్థానం ఆధారంగా మారుతుందన్నారు. ప్రారంభ దశల్లో ఉన్న క్యాన్సర్ సాధారణంగా శస్త్రచికిత్స (సర్జరీ), రేడియేషన్ థెరపీతో నయం చేయవచ్చన్నారు. మరింత అధికంగా ఉంటే, ఈ చికిత్సతో పాటు కీమోథెరపీ అవసరం అవుతుందన్నారు. తీవ్రమైన స్థాయికి చేరిన క్యాన్సర్లకు రోగి శరీర రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసే ఇమ్యూనోథెరపీ ఆశాజనకంగా ఉంటుందన్నారు. సీఏఆర్-టీ సెల్ థెరపీ (ఇమ్యూన్ సెల్‌లను లక్ష్యంగా మార్చే విధానం) వంటి ఆధునిక చికిత్సలు కూడా పరిశోధనలో ఉన్నాయన్నారు. ఈ క్యాన్సర్‌ను నివారించడంలో ముందస్తు జాగ్రత్తలు కీలకమన్నారు. ధూమపానం, మద్యపానం తగ్గించడం, హెల్త్ చెకప్‌లను నిరంతరం చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని చాలా వరకు తగ్గించవచ్చన్నారు. ప్రారంభ దశలో గుర్తించి వైద్యం అందిస్తే మెరుగైన ఉంటాయన్నారు.

# వీర జవాన్లకు వందనం ...

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో విరోచత పోరాటాన్ని చూపుతున్న జవాన్లకు వందనమని, భారత ప్రభుత్వం ఉగ్రవాదుల అంతంలో రాజీ పడకూడదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ అన్నారు. పాకిస్తాన్ తో జరిగుతున్న పోరులో అమరులైన జవాన్లకు తన ఘన నివాళి అని అన్నారు. కుటిల బుద్ధి కలిగిన పాకిస్తాన్ నక్కజిత్తులను, భారత్ ప్రధాని నమ్మవద్దని అన్నారు. 140 కోట్ల మంది ప్రజల చిరకాల వాంఛ అయిన పిఓకే స్వాధీనంలో ప్రభుత్వం పట్టుదలగా ఉండాలని అన్నారు. 1972లో పాక్ తో జరిగిన యుద్ధంలో నాటి ప్రధాని ఇందిరా గాంధీ తెగువను ప్రస్తుత నరేంద్ర మోడీ మరోమారు చూపాలని కోరారు. జమ్మూ కాశ్మీర్ సమస్యలో అమెరికా మధ్యవర్తిత్వం దేశానికి అవసరం లేదనే విషయాన్ని నరేంద్ర మోడీ గట్టిగా ప్రపంచానికి చెప్పాలని అన్నారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ విషయంలో రాజీ పడవద్దు అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్ర ముష్కరులను వేటాడి సంహరించాలని చెప్పారు. ఉగ్రవాదుల తయారీకి అడ్డాగా మారిన పాకిస్తాన్ కు బుద్ధి చెప్పే సమయం ఇదేనని అన్నారు. పాకిస్తాన్ పై ఆంక్షలు విషయంలో బిజెపి ప్రభుత్వం వెనకడుగు వేయొద్దని అన్నారు. దేశ సమగ్రతను కాపాడటంలో భారతీయులం అందరం ఒకటేనని అన్నారు. పోరాడుతున్న జవానులకు భారత జాతి యావత్తు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## డాక్టర్ విమల్ రాజ్ మాథుర్ కు గ్లోబల్ ఏపెక్స్ అవార్డు

**- మీడియా, సంస్కృతి, సృజనాత్మక రంగాల కోసం ఐదు వేల కోట్ల పెట్టుబడి**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: గ్లోబల్ బిజినెస్, ఆవిష్కరణలు, సాంస్కృతిక రంగాలలో చేసిన విశేష కృషికి గ్రాడియెంట్ ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విమల్ రాజ్ మాథూర్ గ్లోబల్ ఏపెక్స్ అవార్డ్ 2025 పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవల నిర్వహించిన వేడుకలో ఈ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం, మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికాలో ఐదు వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నామని చెప్పారు. ఈ పెట్టుబడి మీడియా, సంస్కృతి, సృజనాత్మక రంగాల కోసం ఉపయోగించనున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరెంజ్ ఎకానమీ ఆలోచనకు ప్రేరణగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశ సాంస్కృతిక రంగ అభివృద్ధికి ఇది దోహదం చేయనుందన్నారు. ఈ పెట్టుబడి మెరుగైన మీడియా వ్యాపారాలు, గ్లోబల్ స్టోరీ టెల్లింగ్, సృజనాత్మక పరిశ్రమల ప్రోత్సాహంపై దృష్టి పెట్టనుందన్నారు. భారత ఆరెంజ్ ఎకానమీ మన తదుపరి అభివృద్ధి విప్లవానికి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. దీనిలో భాగం కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. గ్రాడియెంట్ ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ ప్రస్తుత విలువ రూ.3.5 బిలియన్లు అన్నారు. సినిమా, ఓటీటీ, సంగీతం, డిజిటల్ వేదికలపై తన కార్యకలాపాలను విస్తరించిందని పేర్కొన్నారు. కంపెనీ పాన్ ఇండియా చిత్రం 'అభయా' మహిళ సాధికారతకు ప్రాధాన్యం ఉన్న చిత్రంగా నిలవనుందన్నారు. గ్రాడియెంట్ ఏషియన్ ఫ్యాషన్ టూర్ - ఇండియా ఎడిషన్ ప్రకటించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాజ్ కుమార్ ఆనంద్, ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ఇన్నోవేషన్ అటాషే మాయా షెర్మన్, గాంబియా రిపబ్లిక్ రాయబారి ముస్తాఫా జవారా పాల్గొన్నారు.

# అమ్మతనం ఓ వరం: బండారు

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్రా నుండి డాక్టర్ బండారు సుజాత శేఖర్ మాతృ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బండారును సంస్థ ఘనంగా సత్కరించింది.ఈ సందర్భంగా ఆమె సందేశం ఇచ్చారు.మహారాష్ట్రా థానే లో సత్కారం పొందారు. అమ్మ అన్న కమ్మని ఆ పిలుపే చాలులే..అనుభందానికి ఆత్మీయత కు అమ్మ మారురూపం.పుట్టిన భూమి కూడా అమ్మ లాంటిదే అని బండారు అన్నారు. .ఆడ పిల్లలు నేటికీ అవమానాలకు నిరాధారణకు గురికావడం బాధాకరమని అన్నారు.బిడ్డకు జన్మనిచ్చిన అమ్మ పడే ప్రసవ వేదన మాటల్లో చెప్పలేమని తెలిపారు.బంధాలు. బాధ్యతే కానీ అదృష్టమే కానీ భారం కాదని అన్నారు.ఇంటిలో మహిళకు కుటుంబ సభ్యులు నుండి సహకారం ప్రేమ అందాలని అన్నారు.ఎఫ్ టాం సంస్థ నిర్వాహకులకు ఆమె కృత్ఞతలు తెలిపారు. గంజి జగన్ బాబు అధ్యక్షులు బీకే.అశోక్ ప్రధాన కార్యదర్శి బీ ఎమ్.సుభాష్ లను అభినందించారు.